06 MAIN 16_06 MAIN 16.qxd 16-08-2026 AM 12:52 Page 1



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

**- వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి**

**ఆదోనిటౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త;** భారతదేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు మరువలేనివని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, ఆదోని పట్టణాధ్యక్షులు దేవాలు పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాసు, రామదాసు, వేణు, ఉస్మాన్‌ఆషా, ఇబ్రహీం, షేక్షావలి, రామంజి, బాబా, నూర్‌బాషా, చిన్న ఈరన్న, జేవీఆర్ విశ్వనాథరావు, రామలింగేశ్వర యాదవ్, నిజాం, తాహెర్, ఇంతియాజ్, టిప్పు సుల్తాన్, ఎరుకల రమేష్, ఎరుకల లక్ష్మన్న, ఇర్ఫాన్‌బాషా, మణి, మునీర్, చిరంజీవి, నారాయణ, పరిగెల నారాయణ, టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.

**- ఆర్.ఆర్.లేబర్ కాలనీలోని మున్సిపల్ పాఠశాలలో :** పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాల, ఆర్‌ఆర్‌లేబర్ కాలనీలో ఎహెచ్‌ఎం కె.రవి అధ్యక్షతన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను



నిర్వహించారు. ముందుగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమర యోధులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీరాములు, శ్రీనివాసులు, హనుమంతు, గుర్రప్ప, బ్రహ్మానందరెడ్డి, చక్రపాణి, అఫ్రీన్, మధుసూదన్, రామకృష్ణ, శివ, భార్గవి, రామంజి, తులసి విద్యార్థులు పాల్గొన్నారు.

**- నారాయణ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఏజీఎం అన్వర్‌బాషా అధ్యక్షతన ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కె.ఈరన్న పాల్గొన్నారు. ముందుగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వారి త్యాగాలను స్మరించుకోవాలని, అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి అందాలి

**-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఎందరో త్యాగధనుల వలన వచ్చిన దేశ స్వాతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి అందాలని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం స్తానిక మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కారించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మహాత్మ గాంధీ, డా.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు విలువైన ప్రోత్సాహం



**తుగ్గలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజారాంమోహన్‌రావు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవి, టిడిపి సీనియర్ నాయకులు బాలన్న, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు పాల్గొన్నారు. అనంతరం వారు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదుల త్యాగాలనుస్మరించుకొని వారి ఆశయాలను నేటి తరం విద్యార్థులు ఆధర్శంగా నడవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. 2025-26 పదో తరగతి ఫలితాల్లో ప్రతతిభ కనపరిచిన ఆర్.,మమత, ఎన్.సాహితి, జి.అనిల్ లను ప్రత్యేకంగా అభినంధిస్తూ పోత్రాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబులేషు, మనోజ్, సోమశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హోమియో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**రుద్రవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండల కేంద్రం రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న హోమియో వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హోమియో వైద్యాధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం స్తానిక ఆరోగ్య కేంద్రంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం డా.క్టర్ మాట్లాడుతు గతంలో ఇక్కడ హోమియో వైద్యాధికారి ఉండేవారని 2016 నుండి ఇక్కడ హోమియో వైద్యాధికారి లేక పోవడంతో గోస్పాడు మండలం నుండి ఇక్కడికి ఇన్‌చార్జ్‌గా నియమించారని, ప్రతి శుక్రవారం, శనివారం మాత్రమే ఇక్కడ అందుబాటులో ఉంటానని కావున ఈ రెండు రోజులలలో వైద్య సేవలను వినియోగించుకోవాల న్నారు. ప్రజలు ధీర్ఘకాలిక వ్యాధులతో మరియు షుగర్, బీపి, థెరాయిడ్, పిసిఓడి వంటి రోగాలకు హోమియో వైద్యం అత్యంత వేగవంతంగా పని చేస్తుందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియో అసిస్టెంట్ సోమేశ్వరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఊరూరా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**

**గడివేముల, ఆగస్టు 15, ప్రభాతవార్త;**




గడివేముల మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గడివేములలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రామేశ్వరరావు, రవీంద్రభారతి హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ, ఎంపీడీఓ వాసుదేవగుప్త, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జునరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌కిరణ్కుమార్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరెడ్డిలు జెడాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాలను తెలియజేశారు. వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రతిఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

# ప్రాణస్నేహితుడికి..మృత్యుంజయ బిక్ష

**కొత్తపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త;**

ప్రాణస్నేహానికి నిలువేత్తురూపంగా నిలిచారో యువకులు. అపదలో ఉన్న మిత్రుడిని కాపాడుకునేందుకు ఏకంగా బిక్షాటకు దిగి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఈఘటన ప్రతిఒక్కరిని తీవ్రంగా చలింపజేస్తుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండలం కొక్కెరంచ గ్రామానికి చెందిన వివేక్ అనే యువకుడు గత నెల 9న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బైక్‌పై నుంచి కిందపడడంతో తలకు తీవ్రగాయమై ప్రస్తుతం కర్నూలు ఆసుపత్రిలో ఐసీయూ కోమా స్థితిలో మృత్యుయుతో పోరాడుతున్నారు. దినేష్‌కు వెంటనే శస్త్రచికిత్స చేయాలని అందుకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికంగా అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో అంత పెద్దమొత్తంలో డబ్బు సమకూర్చుకోలేక తల్లిదండ్రులు తీవ్ర అవేదనలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల పరిస్థితి చూసి స్నేహితులు చలించిపోయారు. మేమున్నామంటూ తన మిత్రుడి ప్రాణాలు కాపాడుకోవడానికి ఎటువంటి నామోసి లేకుండా ఆత్మకూరు పట్టణంలో వీధి వీధి దుకాణాల వద్ద తిరుగుతూ కన్నీళ్ళతో విరాళాలు సేకరిస్తున్నారు. తన మిత్రుడు తిరిగి ఆరోగ్యంగా తమ మధ్యకు తెచ్చుకునేందుకు ఆ యువకులు పతడుతునన తపన, చేతులెత్తి అడుగుతున్న తీరుచూసి స్థానికులు సైతం కంటతడి పెట్టుకుంటున్నారు. ఒకప్రాణాన్ని కాపాడేందుకు స్నేహితులు చూపుతున్న ఈ అరాటం నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుంది. దాతలు ఉదారంగా స్పందించి అపదలో ఉన్న దినేష్ వైద్యానికి ఆర్థికసాయం అందించి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని దినేష్ స్నేహితులు, స్థానికులు వేడుకుంటున్నారు.

# పోలిస్ స్టేషన్‌లో బాదితుడు పిర్యాదు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు15, ప్రభాతవార్త :** శ్రీశైలం ఆలయంలో తాత్కాలిక పరిచారకునిగా పనిచేస్తున్న మఠం మనోజ్‌స్వామిపై దేవస్థానంలో సెక్యూరిటి గార్డుగా పనిచేస్తున్న శేఖర్ అనే వ్యక్తి దుర్భాషాలాడి తనను గాయపరచాడని శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాదితుడు పిర్యాదు చేయడం జరిగిందని శ్రీశైలం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పేక్టర్ జీవన్ గంగానాధ్‌బాబు తెలిపారు.ఆలయంలో విధులను ముగించుకోని హరిహరరాయగోపురం నుండి మనోజ్‌స్వామి ఫోన్‌లో మాట్లాడుకుంటూ బయటకు వస్తుండగా ఫోన్ లాక్కోనేందుకు ప్రయత్నించగా ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగినట్లు పిర్యాదులో తెలిపినట్లు పేర్కన్నారు.ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగినట్లు పేర్కన్నారు.ఈ క్రమంలోనే సెక్యూర్యుటి గార్డు కర్రతోకోట్టి గాయపరచినట్లు పిర్యాదులో పేర్కనట్లు తెలిపారు.బాదితుడి పిర్యాదును నమొదు చేసినట్లు సిఐ తెలిపారు.

# కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబుకు ఉత్తమ అవార్డు



**కొలిమిగుండ్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నందు సిఐగా పనిచేస్తున్న రమేష్‌బాబుకు ఉత్తమసేవా అవార్డు లభించింది. ఈమేరకు శనివారం నంద్యాలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎస్పీ సునీల్ షోరాణ్, కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డు దక్కిందని పలువులు అధికారులు, నాయకులు సిఐ రమేష్‌బాబును అభినందించారు.

# నాగులదిన్నెలో టాప్ విద్యార్థులకు రూ.32 వేల ప్రొత్సాహకం



**నందవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** నాగులదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.32 వేల నగదు ప్రొత్సాహకాలను అందజేశారు. అదే గ్రామానికి చెందిన పటికే గోపాల్‌రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి కృష్ణవేణి, కుమారుడు మన్మథరావు గ్రామ వ్యాపారవేత్త ప్రతాప్ నరేంద్ర ఈబహుమతులను పంపిణి చేశారు. జంపాల వీరేష్ 591 మార్కులు రూ.5 వేలు, మీసాల కీర్తన 583 మార్కులు రూ.4 వేలు, మిట్టె రాజేష్ 567 మార్కులు రూ.3 వేలు ఈమొత్తాన్ని కృష్ణవేణి అందజేయగా, ప్రతాప్ నరేంద్ర ముగ్గురికి కలిపి రూ.20 వేలు అందజేశారు. 2022 నుంచి ప్రతియేటా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రొత్సహిస్తున్నామని కృష్ణవేణి తెలిపారు. చదువుతోనే ఉన్నతస్థానానికి చేరుకోవచ్చని, సేవా దృక్పదంతో రాణించాలని ప్రతాప్, నరేంద్రలు సూచించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ గంగాధర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# దేశభక్తి చాటిన కేవి సుబ్బారెడ్డి కళాశాల

**- ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**కర్నూలు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కెవి సుబ్బారెడ్డి కళాశాల ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది జాతీయ పతాకాలతో దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకోల్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ పతకాన్ని అవిష్కరించి ఘనంగా నివాళ్లు అర్పించారు. వేడుకలకు కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పెద సంఖ్యలో హాజరయ్యారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ డా. కెవి సుబ్బారెడ్డి, సెక్రెటరీ ఎస్ విజయలక్ష్మమ్మలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడినట్లు పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రసిడెంట్ కె లహరి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బివి రామన్, ఎన్ఏఏసీ అండ్ ఎన్‌బిఏ కో ఆర్డినేటర్ డా. సి ధనరాజ్ డీన్ కె కన్నకుమార్, ఈసీఈ విభాగాధిపతి డా. అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొలిమిగుండ్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడివో కార్యాలయం, స్థానిక పోలీస్‌స్టేషన్, టీడీపీ పార్టీ కార్యాలయ అవరణలో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల సంస్థల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొలిమిగుండ్ల టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, తాలూక కన్వీనర్ వీఆర్ లక్ష్మిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, కళ్యాణ్‌రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**దేవనకొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త;** సమరయోధులు చేసిన పోరాటాలు మరువలేనివని అధికారులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల, కార్యాలయాల వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మవారి పల్లెలో టీడీపీ ఇంటింటి ప్రచారం



**కొలిమిగుండ్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కమ్మవారిపల్లె గ్రామంలో శనివారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు గ్రామంలో రెండేళ్ళ సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎం శివరామిరెడ్డి, ఎం రామదాసు, టి వెంకటేశ్వర్‌రావు, నరసింహుడు, శ్రీనివాసులు, వై రాజు, ఆదినారాయణ, నరసయ్య, లక్ష్మినారాయణ తదితర గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**ఆదోనిలీగల్, ఆగస్టు 15, ప్రభాతవార్త;** భారతదేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు మరువలేనివని కళాశాల పూర్వ విద్యార్థి బాలయ్య, కమిషనర్ ఇన్ ఎస్ఐటీయూ, జీఎస్టీ, కమిషనరేట్ సికింద్రాబాద్ (ఐఆర్ఎస్) పేర్కొన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.అయ్యప్ప, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, కళాశాల పూర్వ కరస్పాండెంట్ విశ్వనాథరెడ్డి, అధ్యాపకుల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాలలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి బాలయ్య (ఐఆర్ఎస్) మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వారి త్యాగాలను స్మరించుకోవాలని, అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాయులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసరంలో వున్న వారికి ఉచిత ఆటో సర్వీసు

**కొత్తపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసరంలో ఉన్న వారికి ఉచిత ఆటో సర్వీసుకు గ్రామ యువకుడు యూట్యూబర్ ఎంఎంజీ అబ్దుల్లా ఉచిత ఆటో సర్వీసుకు శ్రీకారం చుట్టారు. శనివారం మండలంలోని ముసలమడుగు గ్రామ ప్రజలకు గ్రామ యువకుడు ఎంఎంజీ అబ్దుల్లా యూట్యాబర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆటో సర్వీసును గ్రామ పెద్దల సమక్షంలో కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ జయశేఖర్ మాట్లాడుతూ సమాజంలో మారుమూల ప్రాంతంలోని యువకుడు తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉచిత ఆటో సర్వీసు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైద్యపరంగా ఏవరు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో ఈకార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. యూట్యూబర్ ఎంఎంజీ అబ్దుల్లా మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, ఇతర వ్యాధులతో బాధపడేవారికి అత్యవసర సమయంలో గ్రామంలో ఎల్లప్పుడు మూడు ఆటోలు సిద్దంగా ఉంటాయన్నారు. ఏవరికి అపదవచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కలిపించారు. పుట్టిన గ్రామానికి సేవచేయడం తనధ్యేయమని పేద విద్యార్థుల విద్యను ప్రొత్సహించేందుకు ముందుంటానన్నారు. గ్రామపెద్దలు, యువకులు అందరు సహకారం అందించాలని ఆయన కోరారు. అనంతరం యూట్యూబర్ ఎంఎంజీ అబ్దుల్లాకు కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఇంటింటికి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**- టీడీపీ మండల కన్వీనర్ విజయ భాస్కర్‌గౌడ్**



**దేవనకొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త;** ఇంటింటికి సంక్షేమం అందించిన ఘనత సీఎం చంద్రబాబుతోనే సాధ్యపడిందని టీడీపీ మండల కన్వీనర్ విజయ భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని చెల్లెచెలిమల, బేతపల్లి, బండపల్లి గ్రామాల్లోని 292, 293, 294 బూతులలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. మై టీడీపీ యాప్‌లో వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల కాలంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్రగౌడ్, సంజప్ప, బండ్ల రాజశేఖర్, మహేశ్వర్‌రెడ్డి, శేషగౌడ్, తెలుగు ఈరన్న, బేతపల్లి లక్ష్మన్న, బండపల్లి శ్రీరాములు, నరేష్, క్లస్టర్ ఇన్‌చార్జి దినకర్, కో క్లస్టర్ శ్రీనివాసులు, రవికుమార్, సురేంద్ర, బండ్ల వెంకటేష్, నరేష్, ఈడిగ వెంకటరాముడు పాల్గొన్నారు.


# బాధితా కుటుంబానికి అండగా నిలిచిన జనసైనికులు



**ఆదోనిలీగల్, ఆగస్టు 15, ప్రభాతవార్త;** పట్టణంలోని భాస్కర్‌రెడ్డి కాలనీలో నాలుగేళ్ల చిన్నారి సందీప్ టర్పెంటైన్ ఆయిల్ తాగి ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు యం.పులిరాజు శనివారం బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, జనసేన పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లప్ప ఆదేశాల మేరకు రూ.6 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కారర్రకమంలో నాయకులు జయరాం, ఆర్.రాము, రాజశేఖర్, చిరుత, ఎ.వి.వెంకటేష్, మంచాలే రాజు, హుసేని, రాజు, జమ్మన్న, మారెన్న, నాగరాజు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల రెప పెపలాడిన మువ్వన్నెల జెండా

**రుద్రవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ, ఫారెసు, సచివాలయం, గ్రంధాలయం, పశు వైద్య, కార్యాలయాలలో జాతీయ మువ్వన్నెల జెండాను అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఎగురవేశారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే రుద్రవరం శ్రీకన్యకాపరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా పాఠశాలకు బీరువాను బహుమతిగా అందజేశారు.

# వాడ వాడలా రెపరెపలాడిన తివర్ణ పతాకం



**ఆస్పరి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలా మువ్వన్నెల తివర్ణ పతాకం రెప రెపలాడింది. శనివారం మండల కేంద్రం ఆస్పరిలో రెవిన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్‌లో కార్యాలయంలో ఎంపిపి సుంకరుమాదేవి, పోలీసు స్టేషన్‌లో సి.ఐ.శ్రీనివాస్‌నాయక్, ప్రభుత్వ వైద్యశాలలో డిప్యూటి డిఎంహెచ్ఓ డా.రఘురామిరెడ్డి, జడ్పీ హైస్కూల్‌లో విద్యా కమిటీ చైర్మన్ తాయన్న, వెలుగు కార్యాలయంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రంగవేణి, కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ స్మారోన్ స్టెల్లీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సామీల, సోసైటి కార్యాలయంలో మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్, ప్రైవేట్ పాఠశాల నారాయణ ప్రైమ్ స్కూల్‌లలో ఆయా కరస్పాండెంట్లు మల్లేష్, నరేష్ ఆచారి, మండల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి దొరబాబు, సుంకర రామాంజనేయులు, సోసైటి డైరెక్టర్లు సంజన్న, మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ గోవిందు, తిమ్మన్న, రామలింగప్ప, జీవన్‌కుమార్, రాజశేఖర్, రఘు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, ఆర్ఐ రంగస్వామి, సోసైటి సీఈఓ నరసింహుడు, వీఆర్వోలు, సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కోసిగికి 106 అకడమిక్ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు

**-70 స్కూల్ అసిస్టెంట్లు..36 సెకండరీ గ్రేడ్ పోస్టులు..**



**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కోసిగి మండలానికి 106 అకడమిక్ ఉపాధ్యాయ పోస్టులు మంజూరైనట్లు మండల విద్యాధికారి బాలయ శనివారం విలేకర్లకు తెలిపారు..ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం ఈపోస్టులను మంజూరు చేసిందన్నారు..మండలంలోని విద్యాశాఖలో వివిధ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయపోస్టులను నియమిస్తున్నట్లు చెప్పారు..ముఖ్యంగా 2026-27 విద్యా సంవత్సరంనకు సంబందించి ఎనిమిది నెలల కాలానికి ఈ తాత్కాలిక పోస్టుల నియామం చేపట్టినట్లు తెలిపారు..సెకండరీ గ్రేడ్ స్థాయి వారికి నెలకు రూ.10 వేలు చొప్పున,స్కూల్ అసిస్టెంట్ల స్థాయి వారికి రూ.12,500 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లుతెలిపారు..ఇక ఎస్ఏ పోస్టులుగణితం-12 పోస్టులు, తెలుగు-14, హిందీ-13, సాంఘీకశాస్త్రం-12, భౌతికశాస్త్రం-10, ఇంగ్లీష్-07, బయోలాజికల్ సైన్స్-02,ప్రకారం పోస్టులు మంజూరు అయ్యాయన్నారు..వీటికి సంబందించి స్కూల్ అసిస్టెంట్లకు డిగ్రీ, బీఈడి అర్హత ఉండాలని,ఎస్‌జిటీలకు ఇంటర్ లేదా డిగ్రీ డిఈడితో పాటు టెట్ అర్హత సాధించి ఉండాలన్నారు..దరఖాస్తులు ఈ నెల 16వ తేది నుంచి 21వ తేది లోపల కోసిగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజయాలన్నారు..ఎంపికైన ఉపాధ్యాయులు 01.09.26 నుంచి 30.04.27 వరకు మాత్రమే ఈ పోస్టుల్లో పనిచేయాల్సి ఉంటుందని వివరించారు..

# సేవలకు ఉత్తమ పురస్కారం..



**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామి(వివిజి-రాంజీ) పథకంలో విశిష్ట సేవలను అందించిన కోసిగి ప్రోగ్రామ్ అధికారి ఖాలిక్ అహ్మద్‌కు ఉత్తమ పురస్కారం లభించింది..దీంతో శనివారం కర్నూలులో జరిగిన 80వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిటి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా ఉత్తమ పురస్కర అవార్డును ఖాలిక్ అందుకున్నారు..కోసిగి మండలంలో జరిగిన జల హారతి పనులల్లో వంకల్లో రిటన్సన్ ఫిట్స్, చిన్న చిన్న గుంతలు తీయడం, చెరువులల్లోపూడక తీత పనులు జరిగిన వాటిని పరిశీలించి, అలాగే కోసిగి మండలానికి భూగర్భ జలాలు పెంపులో ప్రతిభ కనపరిచినందుకు గానూ గుర్తించి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయడం జరిగినట్లు అధికారులు తెలిపారు.ఈ మేరక జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవపు వేడుకల్లో ఖాలిక్ అహ్మద్ ఉత్తమ అవార్డు అందుకున్నారు..

# ఒక్క రూపాయికే బియస్ఎన్ఎల్ 4జి సిమ్‌కార్డు

**నందికొట్కూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**




80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కారించుకొని పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఒక్క రూపాయికే బిఎస్ఎన్ఎల్ 4జి సిమ్ కార్డు వినియోగదారులకు సెప్టెంబర్ 12 వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటులో గ్లోబల్ సాటిలైట్ ఫోన్ సర్వీసులు బిఎస్ఎన్ఎల్ శాటిలైట్ ఫోన్ సౌకర్యం పందాలంటే హ్యాండెట్ ధర కేవలం రూ. లక్ష 12 వేలు మాత్రమే ఉంటుందని, రిజిస్ట్రేషన్ కోసం రూ.వెయ్యి రూపాయలు, యాక్టివేసన చార్జెస్ రూ.500లతో 3500లు నెల రెంట్‌తో , 5835 రెంట్‌లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని డిఈ తెలిపారు. వాట్సాప్ ద్వారా అన్ని రకాల సేవలను పొందడానికి బిఎస్ఎన్ఎల్ వాట్సాప్ నెం. 18004444 వాడవచ్చని ఆయన తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఈ తెలిపారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నోచుకోని సబ్ ట్రెజరీ కార్యాలయం

**నందికొట్కూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

దేశం మొత్తం 80వ స్వాతంత్ర్య దినోత్సవాలు అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటు సంభరాలు నిర్వహిస్తుండగా పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం మాత్రం వేడుకలు జరపక పోవడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. శనివారం జరిగిన స్వాతంత్ర వేడుకలు రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయశాఖ, ఎక్సైజ్‌శాఖ, ఐసిడిఎస్, కార్యాలయాల వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని కార్యాలయాలకు మధ్యన ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయం అధికారులు మాత్రం జాతీయ జెండా ఎగురవేయక పోవడానికి కారణం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత కొన్నేళ్ళుగా వారు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం లేదనే ప్రచారం జరుగుతుంది. దేశ ప్రధాని సైతం హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి కార్యాలయం, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిస్తుండగా సబ్ ట్రెజరీ అధికారులు పట్టించుకోక పోవడం విశేషం.

07 MAIN 16_07 MAIN 16.qxd 16-08-2026 AM 12:53 Page 1



# స్వాతంత్ర దినోత్సవ నిబంధనలకు తూట్లు యద్దేశ్చగా మద్యం విక్రయాలు

**కోవెలకుంట్ల, అగస్టు 15,ప్రభాతవార్త :**

మనదేశానికి స్వాతంత్రము తీసుకురావడానికి ఎంతో మంది త్యాగాలు చేయడము ఎంతో మంత్రి ప్రాణాలను పనంగా పెట్టి తేస్తే దానికి నేటి సమాజముతూట్లు పొడుస్తూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం మాసం విక్రయాలు యదావిదిగి జరుగుతున్నా సంబందిత శాఖ అదికారులు నిమ్మకు నీరెత్తినట్లుస్టేషన్‌కు పరిమితము అయ్యారనే అరోపనలు ఉన్నాయి. కోవెలకుంట్ల ఎక్సైజ్ పరిదిలో నాల్గు మండలాల్లో మద్య షాపులు ఉన్నాయి.స్వాతంత్రము రిపబ్లిక్ పండుగల రోజున మద్య విక్రయాలు మాంసం అమ్మకాలు జరుగుకూదని అలా చేస్తే స్వాతంత్ర దినోత్సవ నిబంధనలకు తూట్లు పొడిచినట్లు అని 14వ తేది రాత్రి వాటిని అశాఖ సీజ్ చేస్తుంది. అయితే అది కేవలము తూతూ మంత్రమేనని 15వ తేది మద్యం విక్రయాలు జరుగుతున్న తీరును బట్టి చెప్ప వచ్చు. అయితే 14వ రాత్రి షాపులను సీజ్ చేస్తున్న సమయంలోనే 15వ తేది నాటికి సరిపడు సరుకు బయటకు పంపి తర్వాత అదికారులు వాటిని సీల్ వేశారనే విమర్వలున్నాయి. ముఖ్యంగా కోవెలకుంట్ల పట్టణంలోని బస్టాండు అనుకుని ఉన్న వైన్స్‌షాపులో ఒక టీ దుఖాణంను అడ్డాగా మార్చుకుని మద్యంవిక్రయాలు యదా విదిగ సారిస్తున్న అశాఖ అదికారులు మాత్రం అటువైపు కూడా తొక్కి చేశారంటే ఒట్టే నిబందన ప్రకారము మద్యం షాపులు బంద్ రోజున అశాఖ అదికారులు తనికీలు చేస్తు ఉండాలి కాని అక్కడ తనికీలు చేశారో లేదో తెలియదు కాని అక్కడ మాత్రమే యదావిదిగా మద్యం విక్రయాలు జరిగాయిన మద్యం ప్రియులే అంటున్నారు. అలాగే మరో చోట అంటే షాపు కాకుండా బెల్టు షాపుల్లో అన్ని గ్రామాల్లో



ఈ విక్రయాలు జరిగాయి. కాని ఎవరు వాటిని గురించి పట్టించుకున్నపాపాన లేదు.ఈసమయంలో అ మహనీయులుంటే ఇందుకా మేము స్వాతంత్రము తెచ్చిందనే ముక్కు మీద వేలువేసుకుని చూసేవారినే అంటున్నారు.

# ఎమ్మిగనూరు టౌన్ కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం

**ఎమ్మిగనూరు టౌన్,ఆగష్టు 15,ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు విధుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లక్ష్మణ్‌కు ప్రశంసా పత్రం లభించింది.కర్నూలు నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల



మీదుగా లక్ష్మణ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఎమ్మిగనూరు టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తులో కానిస్టేబుల్ లక్ష్మణ్ ప్రతిభ కనబరిచారు. ఆయన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు జిల్లా స్థాయిలో ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపిక చేసి ఈ గౌరవాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ లక్ష్మణ్‌ను అభినందించారు. ప్రశంసా పత్రం అందుకున్న లక్ష్మణ్‌కు ఎమ్మిగనూరు టౌన్ సీఐ కంబగిరి రాముడు, ఎస్ఐ మధుసూదన్ రెడ్డితో పాటు తోటి పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న పోలీసు సిబ్బందికి ఇలాంటి గుర్తింపు లభించడం ఇతర ఉద్యోగుల్లో మరింత స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపుతుందని సీఐ, ఎస్ఐలు పేర్కొన్నారు.

# ఉత్తమ ఉద్యోగిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శివ నాగరాజ్ పాండే

**: మంత్రి నుండి ప్రశంసా పత్రం అందుకున్న శివ నాగరాజ్ పొండే**

**ఆదోని రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



ఒకప్పుడు కార్పొరేషన్ బ్యాంక్ విలీనంలో భాగంగా ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సాదాపురం బ్రాంచ్) గా పిలవబడుతుంది. ఈ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి శివ నాగరాజ్ పొండే కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. శనివారం కర్నూల్ లో నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి టీజీ భరత్ మరియు జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా బ్యాంక్ మేనేజర్ నాగరాజ్ కు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ అవార్డు ఆయన నిబంధనకు మరియు కస్టమర్లకు అందించిన నాణ్యమైన సేవలకు దక్కిన గొప్ప గుర్తింపుని ప్రముఖ పారిశ్రామికవేత్త నాగరాజ్ మిత్రుడు కొలిమి వెంకటేష్ అన్నారు. బ్యాంక్ సేవలో ఆయన చూపించిన ప్రతిభకు ఈ అవార్డు రావడం, ఇలాంటి ఉత్తమ అధికారిని ప్రభుత్వం ప్రోత్సహించడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.ఈ అవార్డు రావడంతో తన కుటుంబ సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

# నెట్టెకల్ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదోని రూరల్, ఆగస్టు 15, ప్రభాత వార్త:**



ఆదోని మండల పరిధిలోని నెట్టెకల్ గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు దిలీప్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో నాగరాజ్ స్వామి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ యశోద ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో నెట్టెకల్ గ్రామానికి చెందిన 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్ పాల్గొని, ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరంలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. బానిసత్వం నుండి విడుదలైన దినమే స్వాతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌతాళంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కౌతాళం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



కౌతాళం మండల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమ్రేష్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించగా, ఎంపీడీవో స్వర్ణలత, యుఆర్‌డీ, కోఆప్షన్ సభ్యుడు మాబు సాబ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రజనీకాంత్‌రెడ్డి సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే కౌతాళం పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కామవరం గ్రామంలోని పశువైద్యశాల, పంచాయతీ కార్యాలయాల వద్ద జేఓ రమేష్, ఆఫీస్ సబార్డినేట్ మహమ్మద్, గ్రామ ప్రజలు, నాయకుల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కుంభలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు నాగేశ్వరరావు సమక్షంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌతాళం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జరిగిన వేడుకల్లో , అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరి బాధ్యత

**కౌతాళం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కౌతాళం మండలం ఉప్పరహాల్ గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయిబాబు తనవంతుగా వెయ్యి మొక్కలను అందజేశారు. ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఆయన సేవాభావాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం భాగ్యమ్మ, ఉపాధ్యాయులు సంగమేశ్, ప్రసాద్, మంజుల, విజయలక్ష్మి, శోభాలత, ఉచప్ప, ప్రావళిక, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.మల్లి, మాజీ ప్రెసిడెంట్ ఈరన్న, టీడీపీ నాయకుడు కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపు..

**: తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డికి ప్రశంసా పత్రం**



**కౌతాళం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ సిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌతాళం మండలం తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డికి ప్రశంసా పత్రం అందజేశారు. విధి నిర్వహణలో చురుగ్గా వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో చూపుతున్న కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ ప్రశంసా పత్రం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డిని అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# ఉత్తమ తహసీల్దార్‌గా వెల్దుర్తి తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ

**: మంత్రి టీజీ భరత్, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**వెల్దుర్తి,ఆగస్టు 15, ప్రభాతవార్త :**



విధి నిర్వహణలో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ తమదైన శైలిలో సేవలందిస్తున్న వెల్దుర్తి మండల తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ కు ఉత్తమ తహసీల్దార్ అవార్డు దక్కింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో శనివారం ఘనంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ప్రశంసా పత్రం అందుకున్న అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు నాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. అదేవిధంగా వెల్దుర్తి విఆర్ఓ పద్మ, గోవర్ధనగిరి విఆర్వో ఉమ, కలుగొట్ల సర్వేయర్ నవీన్, ఉపాధి హామీ కార్యాలయంలో ఈసీ పృధ్వీరాజ్ కు ఉత్తమ అవార్డులు దక్కాయి. వీరు మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలకు గాను అవార్డులు దక్కించుకున్న వీరికి అధికారులు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు

# జాతీయ జెండాకు అవమానం

**: వ్యవసాయ సహకార సంఘం అధికారులు నిర్లక్ష్యం**

**: బాత్రూం పైన జెండా ఆవిష్కరణ**



**ప్యాపిలి ఆగస్టు 15 ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 వసంతాల అయినప్పటికీ అక్కడక్కడ జాతీయ జెండాకు అవమానాలు జరుగుతున్నాయి. జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలకు చెప్పడం కోసం గత వారం రోజులుగా ప్రభుత్వం ర్యాలీలు నిర్వహించింది. అయినప్పటికీ ప్యాపిలిలో జాతీయ పతాకానికి ఘోరమైన పరాభవం ఎదురయింది. మండలంలోని హుసేనాపురం గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం పక్కన ఉన్న బాత్రూంపైన ఒక కర్రను పెట్టి జాతీయ జెండా ఆవిష్కరించి వ్యవసాయ సహకార సంఘం అధికారులు జాతీయ జెండాను ఎగవేశారు. బాత్రూంకు జండా కట్టడం ఎందుకని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ సమయంలో నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటారు. పవిత్రమైన ప్రదేశాల్లో మువ్వన్నెల జెండాను ఏర్పాటు చేసి ఎగరవేయాలని నిబంధనలు చెప్తున్నాయి. అయితే హుసేనాపురం గ్రామ వ్యవసాయ కార్యాలయ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా మరుగుదొడ్డి పైన జెండా ఉండే విధంగా ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయడంలో నిబంధనలను పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.... జాతీయ జెండా ఏకంగా బాత్రూం పైన ఇది ఎక్కడ కర్మ.. జండా కట్టడం చాలా దౌర్భాగ్యమని ప్రజలు ఆపుతున్నారు... జాతీయ జెండా ని అవమానం చేశారంటూ ఆవేదన...

# కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూలు అర్బన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ బి. శారద ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ వేడుకల్లో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ నాగరాజు పాల్గొని జాతీయ పండగ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. మండల అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు


**: వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా..**

**వెల్దుర్తి,ఆగస్టు 15, ప్రభాతవార్త**



వెల్దుర్తి మండలంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసి సుంకన్న, సీఐ కార్యాలయంలో సీఐ యుగంధర్, వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ వర్మ, వెల్దుర్తి సిహెచ్సిలో సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అక్బర్ బాషా, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఇందిర, పశు వైద్యశాలలో డాక్టర్ శాంతలత, వెలుగు కార్యాలయంలో ఏపిఎం అనురాధ, ఉపాధి కార్యాలయంలో ఏపీఓ లక్ష్మన్న, గురుకులంలో లక్ష్మీప్రసూన, కేజీబీవీలో ప్రిన్సిపల్ షాకిర బేగం, ఎస్సీ బాలుర వసతి గృహంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఉస్మాన్ భాష, బీసీ బాలికల వసతి గృహంలో సంక్షేమ అధికారిని గిరిజాదేవి, జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు బాబ్జి, విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ రఘునాథ్,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల నిర్వాహకులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ విద్యానికేతన్, శ్రీ శారద విద్యానికేతన్, శ్రీ సత్య సాయి హైస్కూల్, శర్మాస్ యూపీ పాఠశాల, పద్మ విద్యా వికాస్ పాఠశాల, అమరావతి పాఠశాల, రామళ్లకోటలోని శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ పాఠశాలల నిర్వహకులు జి హరినాథ్, జలప్రతాప్, కాత్యాయిని మేడం, కరస్పాండెంట్ రమణ యాదవ్, హెచ్ఎం గఫూర్, కరస్పాండెంట్ రంగమణి మేడం, బడే సాహెబ్, రాము, డి సురేంద్ర నాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న, డిప్యూటీ తహసిల్దార్ గురుస్వామి రెడ్డి, ఆర్ ఐ మంజుల, ఏవో లలిత, ఈవో రహమత్ భాష, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, పాఠశాలల చైర్మన్లు చిన్న,బాబురావు, సూరి తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితమే.. స్వాతంత్ర దినోత్సవం



**డోన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగఫలమే మనము స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని డాక్టర్ సలీం కాతుం అన్నారు శనివారం డోన్ పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశం కోసం 1947 ఆగస్టు 15 తేదీన మన దేశ ము బ్రిటిష్ బానిసత్వం నుండి విముక్తి పొందిన రోజు అని పేర్కొన్నారు అదేవిధంగా మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటితో పాటు మరో ఎంతమంది వివిధ గ్రామాల చెందినవారు బ్రిటిష్ వారునీ ఎదిరించి వారి నుండి విముక్తి కలిగిన రోజు అని పేర్కొన్నారు అదేవిధంగా స్వాతంత్రం దినోత్సవాలు ఏ విధంగా జరుపుకుంటున్నా మో అదేవిధంగా స్వాతంత్రం తెచ్చుకోవడం ఎంత కష్టమో దాన్ని కాపాడుకోవడం అంత ముఖ్యమని పేర్కొన్నారు మన దేశం అభివృద్ధికి మనమందరం బాధ్యత వహించాలి ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆంజనేయులు ల్యాబ్ టెక్నీషియన్ హరినాథ్ స్టాఫ్ నర్స్ మనీ మాల పుష్పవతి అమ్మ మాధవి ల తవన్నూర్ సాహెబ్ అరుణ్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# బాస్యం లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణం నందు భాష్యం పాఠశాలలో రాయలసీమ వన్ జెడ్ఈఓ కవిత ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం ఈ సందర్భంగా రాయలసీమ వన్ జెడ్ఈఓ కవిత మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు వదిలిన గడ్డ ఎంతోమంది మేధావులు, నాయకులు పోరాటం చేశారు వాళ్ళు కష్ట ఫలం అని అన్నారు.నేటి బాలులే రేపటి పౌరులని ప్రతి విద్యార్థిలో దేశభక్తి ,దేశ సేవ, దేశం పట్ల గౌరవం, విధేయత, అంకితభావం, ప్రతి పౌరులలో ఉండాలని మనమంతా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు మరియు పిరమిడ్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థుల కు,వన్ జెడ్ ఈవో కవిత,ప్రిన్సిపల్ నాగరాజ్,జెడ్ సి ఓ అనురాధ, చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాలొగొన్నారు.

# ఆర్ఐ జి. తరుణ్‌కు మెరిటోరియస్ సేవలకు అభినందన పత్రం

**సి. బెళగల్, ఆగస్టు 15 ప్రభాత వార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సి. బెళగల్ మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. తరుణ్‌కు మెరిటోరియస్ సేవలను గుర్తిస్తూ అభినందన పత్రం అందజేశారు.జిల్లా పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 80 స్వాతంత్ర దినోత్సవవేడుకల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖల మంత్రి శ్రీ టి.జి. భరత్ జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా ఈ అభినందన పత్రాన్ని ప్రదానం చేశారు. విధి నిర్వహణలో అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా జి. తరుణ్‌కు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖలో ఉత్తమ ఉద్యోగులు లైన్ మాన్‌కు అవార్డు..

**పత్తికొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ పరమేష్ పెద్దహుల్తి చిన్నహుల్తి జూటూరు గ్రామాల్లో జూనియర్ లైన్మెన్ గా ఉత్తమ అవార్డు కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ ప్రవీణ్ కుమార్ చేతులమీందగా అవార్డు అందుకున్న గ్రహీత పరమేష్ ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి కన్జురుకు ఎలాంటి సమస్యలు లేనట్టు ఆయన సేవలు అందిస్తూ జిల్లా అధికారులు ఆయనను గుర్తించి ఆగస్టు 15 స్వతంత్ర వేడుకల్లో భాగంలో ఆయనకు అవార్డు దక్కినది ఆయన బంధువులు స్నేహితులు అభిమానులు అభిమాన సంఘాలు హర్ష వ్యక్తం చేశారు

# 80 వసంతాల స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**పత్తికొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను భరతమాత, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయుల వేషధారణలతో పలువురు అభినందించే విధంగా రూపకల్పన చేశారు బాల సదనం .రాగిణి వసంత ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలసదనం సూపర్డెంట్ రాగిణి వసంత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకను ఉద్దేశించి బాలసదనం సూపర్డెంట్ రాగిణి వసంత మాట్లాడుతూ భారతదేశం స్వతంత్రం పొందడానికి బ్రిటిష్ వారి తో దాదాపుగా 200 సంవత్సరాలు పోరాడి,మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వారు ప్రాణత్యాగాలు చేశారని తెలియజేశారు. వసంత మాట్లాడుతూ విద్యార్థులకు ఇంత చక్కటి నృత్య ప్రదర్శన రూపకల్పన చేసిన జ్యోతి బాలసదనం సిబ్బంది నాగేశ్వరమ్మ సి షాను రత్నమ్మ సునీత చిన్నమ్మ హనుమంతమ్మ శ్రీలక్ష్మి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం స్వాతంత్ర వేడుకల ఆటల పాటల పోటీల్లో గెలుపొందన విద్యార్థిని, బృందం విద్యార్థిని,విద్యార్థులతో జైహింద్ నినాదాలు పలికించారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విశేష పూజలు..

**: శ్రావణ మాసం తొలి శనివారం భక్తులతో కిటకిటలాడిన ఆలయం..**



**ఆలూరు ఆగస్ట్ 15 ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని ఎల్లార్థి రోడ్డులో ఫైర్ ఆఫీస్ సమీపంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం తొలి శనివారం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి అర్చకులు పంచామృత అభిషేకం, విశేష పూజలు, ఆకుల పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్.. జై హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. మధ్యాహ్నం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దాదాపు 4 వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారి కృపకు పాత్రులైన భక్తులందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు..

# గోనెగండ్ల లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గోనెగండ్ల, ఆగస్టు, 15, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండలంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. 79 స్వాతంత్రదినోత్సవాన్ని పూర్తి చేసుకొని 80వ స్వాతంత్రదినోత్సవంలో అడుగు పెడుతున్న సందర్బంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మణిమంజరి, పంచాయతీ కార్యాలయం దగ్గర కార్యదర్శి సతీశ్ తహశీల్దార్ కార్యాలయం దగ్గర డిప్యూటీ తహసీల్దార్ రఘువీర, పోలీస్టేషన్ దగ్గర సీఐ చంద్రబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రంగారవళి, పాఠశాల వద్ద ఆయా ప్రధానోపాధ్యాయులు నాగ భూషణం, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ షాహిన్ పర్విన్, కస్తూర్బా పాఠశాలలో ఎస్వి విద్యావతి, గాజులదిన్నె ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఏఈ ఆలీ, వ్యవసాయశాఖ కార్యాలయ ఇం దగ్గర ఏవో హేమలత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గీత, గోనెగండ్ల సహకార సంఘం కార్యాలయం దగ్గర అధ్యక్షుడు రామాంజినేయులు, హెచ్ కైరవాడి సహాకార సంఘం కార్యాలయం దగ్గర అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సిబ్బంది జెండాను ఎగురవేశారు. మండంలంలోని ఆయాగ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, పాఠశాలల దగ్గర ప్రధానోపాధ్యాయులు, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపతయ్యనాయుడు, మాజీ సర్పంచ్ రంగమ ని, కాంట్రాక్టర్ షేక్షావలి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు దరగల మాబు, డిప్యూటీ ఎంపీడీవో అనంత శయన. పంచాయతీ ఉద్యోగులు మలాంగ్ సుబాన్, అనిల్, సచివాలయ ఉద్యోగులు, పలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చాగలమర్రి , ఆగస్టు 15 ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజారెడ్డి,తహసీల్దారు కార్యాలయంలో తహసీ ల్దారు పణీంద్రుడు,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు,మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో టిడిపి నాయకులు,విద్యుత్ కార్యాలయంలో ఏఈ రమణయ్య,మండలంలోని వివిధ సచివాలయాలలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు ,పంచాయతీ కార్యదర్సులు,మండల వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత,ప్రాథమిక పాఠశాలల్లో ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు,ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేసి గౌరవ వందనం చేసారు . అలాగే మండలం లోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో బర్డ్స్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను కరస్పాండెంట్ పాల్‌రాజారావు, హెచ్ఎం సింధూర లు జెండాను ఎగరవేసారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

